# పసి(డి) హృదయం

రచన:
శ్రీ వేముల ప్రభాకర గాడు.

మా పెద్దన్న పేరుకే పెద్దన్న కాదు నిజానికి పెద్దన్నే. మా కుటుంబానికే కాదు, వాడకు, ఊరిలో చాలా భాగానికి, చుట్టపక్కాలకు, స్నేహితులకు ఒకటేమిటి అయిన్నెరిగిన చాలామందికి పెద్దన్నయ్య. ఆపదలో సంపదలో ఆయన సలహా చాలామందికి అవసరము. పిల్లలు ఏలాంటి అల్లరి చేసినా మా అమ్మ నాదే ఆయుధం కూడా పెద్దన్నే. అదిగో పెద్దన్న వస్తున్నాడంటే చాలు 'పిల్లి-వచ్చే-ఎలుకా భద్రం—'ఎక్కడి దొంగా అక్కడే గప్ చిప్ గా వుండేవాళ్లు మా అమ్మా నాన్న చుట్ట పక్కాలు ఏదో సంబరాలప్పుడు పిల్లలకు పెద్దన్నగురించి వున్న భయ భక్తులను తలుచుకుని కడుపుబ్బ నవ్వేవారు.

మా కుటుంబం చాలా పెద్దది. అమ్మ, నాన్న నలుగురు ఆడపిల్లలు - వాళ్ళ పిల్లలు, నేను చిన్నతమ్ముడు గోపి, పెద్దన్నయ్య, వదిన, వాళ్లపిల్లలు నలుగురు. ఈ విధంగా చుట్టాలు పక్కాలు వగైరాలతో నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా ఉండేది.

మా కుటుంబం బాధ్యత సంపూర్ణంగా మా పెద్దన్న మరియు అమ్మది మాత్రమే. మేమంతా బొమ్మలమే. ఎట్లయినా మా కుటుంబం చాలా ఉన్నతమైంది కావాలని మా అన్నయ్యకు మరీపట్టింపు. అడుగడుగునా అహరహం ఆయనకు ఒక్కసారిగా ఈ కుటుంబమంతా సంస్కారవంతమైంది కావాలని తపన.

'అసలు సంస్కారమంటే ఏమిటి? ధనవంతులై, విద్యావంతులై, తెల్లగా, మల్లెపూల్లా ఉండటమేనా?' అని నాలో ఎప్పుడూ ఒక ప్రశ్న మెలకెత్తేది. ఎవరికి వారే ఒక పరిధి గీసుకుని దీన్ని దాటకుండా మెదలకోవటమే సంస్కారమని సబబుగా, అవసరంగానైనా, బాల్యచాపల్యమువల్లనైనా, తమాషాకైనా పరిధి దాటాలనే స్వేచ్ఛామనస్తత్వాన్ని అసలే సంస్కారము గాదని అవల్లా - హద్దు మీరటానికి చేసే దుడుకుతన మనేభావం, పెద్దన్నయ్యలో బాగా పాతుకుపోయింది.

వాస్తవానికి ఈ ఉన్నతాశయ మనేదానికి ఎవరికి వారు యిచ్చే నిర్వచనము నాకు చాలా కంటగింపుగా వుండేది. పరాయివాళ్ళెవరన్నా తమ పిల్లల్ని తిట్టినా, కొట్టినా విపరీతంగా బాధపడి వాళ్ళని మందలించే మా అన్నయ్య తనదగ్గరికి వచ్చేసరికి అన్నీ మరచిపోయేవాడు. అంతమాత్రాన పెద్దన్నయ్య పాతభావాలవాడుకాదు. మనస్తత్వ పరిశీలనచేసే ధీశాలిత్వము - పరిపూర్ణత, అన్నీ ఆయనలో మూర్తీభవించినవాడు. అనవరతం తన జీవితం క్రొవ్వొత్తిలా కరిగి తనవారికి ఆశ్రితులకు వెలుగునిస్తే చాలు అనేవాడు. ఆయన ఎన్నడూ వ్యక్తిగతంగా ఒకరిని నొప్పించాలనేవాడు కాదు. కాని తన ఆశయాలకు అనుగుణంగా పిల్లలు మంచిస్థాయికి చేరుకోవాలన్న తపనతో ఆయన తప్పుచేసినప్పుడు పిల్లలను దండించేవాడు. సరిగ్గా నాకు అదే ఇష్టంలేకపోయేది.

ఒకసారి వదినను ఎంత కొట్టాడంటే, మానవత్వము ఉన్నవాడు ఎవడూ అలాని చేయలేడు. ఎంతమంది ఆపినా ఆగలేదు. అడ్డుపడ్డ వాళ్ళందరికీకూడా దెబ్బలు తగిలాయి ఆ సందర్భంలో తనకు వచ్చిన కోపాన్ని ఆ విమర్యాసను ఆపటానికి ప్రళయప్రవాహాన్ని వెనక్కుమళ్ళించే వ్యర్థ ప్రయత్నం యెంతో చేశాడు. అసలు ఆ దెబ్బలాట రావటానికి కారణం వదిన. తన సహచరిణులు, స్నేహితులు, తాపెరిగినవారు మగనితో ఒంటరిగా కాపురంపెట్టి స్వేచ్ఛావాయువులు పీలుస్తూ వుండటాన్ని తలుచుకుని తర్వాత తనను తాను ఊహించుకునేది. తాను ఈమహా కుటుంబములో మంచి సంపాదనాపరుని భార్యయైకూడా దిక్కులేనిదానిలాగా పడిఉండటము, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం, వాక్స్వాతంత్ర్యం కొరవడటం, అత్తగారు ఆడబిడ్డల పేచీలతో కాలం గడుపరావడం గురించి యెంతో చిన్నబుచ్చుకునేది. అన్నయ్య ఎప్పుడన్నా పరామర్శించితే చీదరించుకునేది. ఆయన బుజ్జగింపజూస్తే మరీ రెచ్చిపోయి వేరుకావాలనేది.

"ఇన్నిదినాలు నేను కష్టపడి పనిజేస్తున్నది, సంపాదిస్తున్నది వేరుకావటానికికాదు, ఉమ్మడి కుటుంబమనే ఆశయాన్ని సాధించాలనేదే నా తపన. నేను ఒక్క సంపాదనాపరున్ని తప్పుకుంటే, నా తలిదండ్రులు, చదువుకునే పిల్లలు, పెళ్ళికావలసినవాళ్ళు యేమికాను. నీవు చస్తేకూడా నేను ఈపాడుపని చేయను" అనేవాడు అన్నయ్య.

"వేరుగా కాపురమైతే చాలు. నువ్వు తల్లిదండ్రులకేమైనా ఇవ్వు నేను కాదనను" అని మా వదిన వాదన.

"వేరు తప్ప నువ్వు కొండమీది కోతిని తెమ్మన్నా తెచ్చిస్తాను" అనేవాడు అన్నయ్య.

స్త్రీ సహజంగా తన లక్ష్యసాధనకోసం తెగేదాక బిగించేది దాంతో కాదుకూడదని ఆయన చేయిచేసుకొనేవాడు. ఆమె మరీ రెచ్చిపోయి చంపమని తంచనుగా ఎదురుదిరిగి నిలిచేది. ఆయన మరీ రెచ్చిపోయేవాడు.

వాస్తవానికి కొట్టేఅన్నయ్యది తప్పుకాదు, విడిపోదా

మన్న వదినది అంతకన్నా కాదు. స్వాతంత్ర్యపిపాస జన్మసహజం, కాదనటానికి ఎవరికీ అధికారంలేదు. ఈ విషయాలు నాలో లేపతూ కెరలుతూఉంటే మొగమొదుగా చెప్పే ధైర్యంలేక ఉత్తరం రాశాను.

“అన్నయ్యా! ఏ కార్యాన్ని సాధించాలని చేయరాని పనులు చేయటాన్ని ఒప్పుకోగూడదు. కలిసిఉండటానికి వీలులేనప్పుడు వేరు మంచిది. దానివల్లనే దూరంనుంచైనా అందరూ కనీసప్రేమ కలిగిఉంటారు.”

అమ్మ ముందు ఆ ఉత్తరం చదివి అన్న ఎంతో ఏడ్చాడట. “చేతకానివాడు చూస్తూ ఊర్కోలేక వేరవనాకో సలహా ఇచ్చాడు. నా సదాశయానికి విఘాతాన్ని అదితోనే కలిగించాడు.” అని అన్న మిగుల విచారించాడట. ఇంతకూ చెప్పొచ్చిందేమిటంటే అడుగడుగునా ఒకసారి, అప్పచెల్లెళ్లవలన ఒకసారి, అమ్మ వదినలవలన ఒకసారి, చిన్నపిల్లలవలన ఎప్పుడూ ఏదో సమస్య తలెత్తటము దాంతో అన్నయ్య రెచ్చిపోవటము అది నాకు బాధగా ఉండడం సహజం అయిపోయింది.

చిన్నతమ్ముడు గోపి చాలా దుడుకు. వద్దన్నదాన్నే చేయటము వానికి అలవాటు. అన్నకు చచ్చే భయపడేవాడు. మళ్లీ నిమిషంలో పాతది మరచి తానేది అనుకుంటే అది చేసేవాడు. ఒక్కొక్కసారి అన్న వాణ్ణి కొడుతుంటే నా కళ్ళమ్మట నీళ్ళు తిరిగేవి. అసలు ఈయన మనిషేనా? అని బాధపడేవాణ్ని. గోపి చేసే పనులుకూడా చాలా ఘోరమైనవి, కాని కొట్టడంలోని ఆ పరుశత్వం ముందు అవి నాకు తప్పుగా కనిపించేవి కావు, తమ్ముడు అసలు ఎందుకీ దుడుకతనాలు చేస్తున్నట్లు? అని ఆలోచిస్తే నాకు తట్టే జవాబు బాల్యం-తెలియనితనం కాబట్టి చేస్తున్నాడని. మరి అందరు అదే ఈడుపిల్లలు యింత పాడు పనులు చేయరెందుకు? ఇది నన్ను వేధించే ప్రశ్న.

వాడలోని పిల్లల్ని తేరగా తన్ని రావటము, ఏమిఎరుగనట్లు కూర్చోవడం, ఇంట్లో పెద్ద చిన్న తేడా లేకుండా ఆడవాళ్ళను వేధించడము చేసేవాడు. తన తోటివాళ్ల మీద పెత్తనం చెలాయించ జూడడము, బడికిఎగనామం పెట్టడము, పోతే టీచర్ల పైకి సైతము తిరగబడడము, సైకిలు త్రొక్కరాకున్నా ఎవరిసైకిలైనా అడగకుండా తీసుకెళ్ళి ఎవరికో టక్కరివ్వడం గోపి నిత్యవ్యవహారాలు.

ఒక ఆదివారంనాడు సెలవుకావటంవల్ల పిల్లలంతా అల్లరితో కేరింతలతో ఆటలాడుకుంటున్నారు. అక్కడ ఆడుకునే పిల్లలందరికీ గోపి లీడర్. ఆకొద్దికాలము వాళ్లందరికీ వాడు పెద్దన్నయ్య. అలాగే అనుకరించేవాడు కూడా. వాడు ఆడమన్నదే ఆట లేకపోతే అంతాచిందరవందర చేసేవాడు.

పెద్దన్నయ్యకూతురు శ్రీకళ చాలా అమాయకురాలు. వాడు చెప్పినట్లల్లా ఆడేది. లేకపోతే దెబ్బలు తప్పేవి కావు. అయితే వాడు చెబితే విన్నందుకు ఏదో ముట్ట చెప్పేవాడు. దాంతో ఇద్దరికీ సన్నిహితం కొంచెము ఎక్కువ. వాళ్ళకు దగ్గరలోనే ప్రేమ్‌చంద్ నవల ‘రంగభూమి’ చదువుతూ కూర్చున్నాను. పిల్లల అల్లరి నాకు దాదాపు అలవాటే అయింది. వాళ్లు ఆడుకోవడం నాకు యిష్టంగానే ఉండేది. బాల్యం బంగారంలాంటిది, మళ్ళీ మళ్ళీ పొందలేని ఆనందాన్ని అందించేది. కొనుక్కుంటే లభ్యంకానిది. తరచి చూచినకొద్దీ నాకు బాల్యంమీద మరీ భ్రమ పెరిగేది. ఎంతకాదనుకున్నా పిల్లల అల్లరి నవలా పఠనానికి ఆటంకంకాక తప్పలేదు. ఇంత మంచి నవలకూడా పిల్లల అల్లరికి తట్టుకోలేకపోతుందికదా! అనిపించింది. వాళ్లను వారించడం యిష్టంలేక పుస్తకంలో తలదూర్చాను.

శ్రీకళ మొన్ననే జ్వరం తీసుకుని యిప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఆడుకునే పిల్లలంతా గప్‌చిప్ అని గోపి అనడంతో అంతా అల్లరి ఆపి చూడసాగారు. వాడు శ్రీకళా ఇటురా! అని పిలిచాడు. ఆ పిల వాన్ని చేరింది.

“ఇగో ఈ ధర్వాజ తలుపుసందులో ఇరుకుతిరిగేకాడ పిప్పరమెంటు పడింది తీసియ్యవూ” అన్నాడు. నిజంగా పిప్పరమెంటు ఆ ఇరుకు సందులో పడిందో లేదో తెలువదు. కాని ఆపిల్ల సందులో వేలి పెట్టడంతోనే తలుపు కదిలింది. అమ్మాయి వ్రేలు ఇరుకులో నలిగి రక్తం కారడము మొదలుపెట్టింది. గోపి బిత్తరపోయి చూస్తున్నాడు నేను గబుక్కున వెళ్ళి అయోడిన్ పట్టుకొచ్చేలోగానే పెద్దన్నయ్య అక్కడికి చేరాడు. అప్పుడే ఆయన మొగంలో క్రోధం చోటుచేసుకుంది. వేణును గుడ్లురిమిచూశాడు. వాడు గజగజా వణికిపోతున్నాడు. చిలిపిపనులు చేసినప్పుడు ఇలా ఎదురు తిరిగితే అన్నయ్యకు తెలిసిపోవడం ఆయన నిర్దయగా కొట్టడం గతంలో యెన్నోసార్లు జరిగింది. అప్పటికి దెబ్బలు గోపికి జ్ఞప్తికొచ్చాయి. ఇప్పుడు హృదయంలో పెద్దభయాన్ని సృష్టించాయి. ఒక్కవాడేకాదు, పెద్దన్నయ్యను చూసిన శ్రీకళకూడా బిగ్గరగా యేడ్వడం మానివేసింది. వ్రేలికి తగిలిన గాయంకన్నా, గోపి యెన్ని దెబ్బలు తింటాడో నన్నదే దానికి భయంగా కనిపించింది. పెద్దన్నయ్య కోపంతో వెళ్ళి గోపిని పట్టుకున్నాడు. వాడు పులిచేతిలోపడ్డ మేకలా ఉన్నాడు. వాన్ని చూస్తే నాకే జాలివేసింది. అయితే

# నవ్వు - నీ నవ్వు

రచన: శ్రీ ఆడారి వెంకటరమణ.

నవ్వు ఒక శారీరక ప్రక్రియ. ఒకరిని నవ్వమని శాసించలేము. కాని నవ్వవద్దని శాసించినా, నవ్వకూడదని భీష్మించుకొని కూర్చొనినా, నవ్వు రాక మానదు. మన పట్టుదల ఎంత తీవ్రంగా ఉంటే అంత రెట్టింపు తొందరగా నవ్వువచ్చే సన్నివేశం ఇది. అసలు మన నవ్వుకి అర్థం పర్థం లేకపోవడం కద్దు. ఓ చెవిటి మూగ, గుడ్డివంటి వారిని చూచి నవ్వటం ఈ రకము పిచ్చివారి చేష్టలు, చెవిటివారి మాటలు, తాగుబోతు ప్రలాపనలు నవ్వదగినవి కావని తెలియని మనుష్యులెందరో ఉన్నారు. వీధిలో పోయే కుక్కను కర్రతో కొట్టి 'కంయ్' మనిపించి నవ్వే కుర్రవాళ్ళను మనము చూస్తూనే ఉంటాము. అల్లరిచేసి, అల్లరి చూసి ఆనందించే ఘరానా వ్యక్తులు మనలో లేకపోలేదు. ఆడవాళ్ళని చూసి నవ్వే ఘటాలు కోకొల్లలు మనలో. కాని యివేవీ గంభీరులైన వారిని, సంస్కారులైనవారిని, ఆ మాత్రము యీ మాత్రము తగు మనుష్యులమనిపించుకొన్నవారిని. నవ్వునివ్వవు. కారణం, ఈ నవ్వు బుద్ధిమాంద్యము, క్రౌర్యము, హృదయరాహిత్యము, కక్షి తత్వము మొదలయిన గుణాలవల్ల జనించే రకము కావటమే. ఇది సంఘానికిగాని, వ్యక్తికిగాని శ్రేయోదాయకమయిన నవ్వుకాదు. ఈ నవ్వుకి కారణమైన సంస్కృతి లేక ఆ సంగతి అనే గుణము నవ్వదగిన వస్తువులో కంటె నవ్వే వ్యక్తిలోనే స్పష్టంగా గోచరిస్తుంది.

నవ్వు మన మనః ప్రసన్నతను బయటకు వ్యక్తముచేయు సాధనము. పసిపిల్లల నవ్వులో మనకు గోచరించేది వారి మనః ప్రసన్నతయే. నవ్వుతూ ఉన్న ముఖము ప్రసన్న చిత్తానికి ద్యోతకము. అందుకే అధికారులు, ఆడవాళ్ళు అట్టే నవ్వకూడదని శాసింపబడ్డారు. ఆ అదును చూసి, అనువు కనిపెట్టి, చనువు చేసుకొని, సక్రమంగా నడువవలసే వారిని అక్రమ పంథాలోనికి మరలించే స్వప్రయోజనపరులైన వ్యక్తులు కొందరుండవచ్చుననే భయం ఈ శాసనానికి మూలం. అసలు నవ్వు ఒక సామాజికమైన గుణము. దీనికి సాంక్రామిక దోషం, లేదా గుణ కూడా ఉంది. బెర్గసన్ వ్రాసిన ప్రకారం, ఒక మనుష్యుడు మరొక మనుష్యుడ్ని చూచే నవ్వుతాడు గాని వేరేచోటనవ్వడు. ఏ కారణం చేతనయినా మానవేతర పదార్థాలు-చూసి నవ్వినట్లయితే, ఆయా పట్ల

---

పెద్దయ్యను ఇపుడు ఆపడం నాతరంకాదు. ఆ ప్రయత్నం నేను చేయలేదు. అయోడిన్‌తో శ్రీకళకు పట్టి వేస్తున్నాను. అది పట్టివేస్తున్న వైపు చూడడం లేదు. దాని దృష్టి అంతా గోపిమీద గోపిని కొట్టనున్న వాళ్ళ నాన్నమీద ఉంది. పెద్దన్నయ్య గోపిని మొదటి లెంపకాయ కొట్టాడు. దెబ్బ విసురుకు వాడు తలుపుపై పడ్డాడు. అంతే నా చేతిలోనుండి తన వ్రేలును లాగుకుని శ్రీకళ ఒక్క పెట్టున వెళ్ళి మా పెద్దన్నయ్యకు అడ్డు పడింది. ఆయన చొక్కా పట్టుకు లాగుతూ 'నాన్నా గోపిని కొట్టకు. గోపి నా వేలు తలుపులో పెట్టుమన లేదు. నేనే పెట్టినాను గోపినికొట్టకు' అంటూ బావురుమంది. గోపికి బదులు గొంతు పెంచి అదే ఏడ్వసాగింది. పెద్దన్నయ్య, నేను ఇద్దరము ఆశ్చర్యంగా చూడసాగాము. అంతేకాదు గోపి మరింత ఆశ్చర్యంగా చూడసాగాడు. పసి హృదయం యెంత తొందరగా కరిగిపోతుంది. తన వేలుకు గాయం చేశాడన్న సంగతి మరిచి వాన్నే కాపాడుతుంది.

'నాన్నా గోపి యిక తప్పుచేయడు నువ్వు కొట్టకు' అంటూ వాని తరపున క్షమాపణ చెప్పుకుంటుంటే అన్నయ్యలోని కోపం సంపూర్ణంగా మాయమయింది. అమ్మాయిని ఎత్తుకొని గుండెలకు అదుముకున్నాడు. ఆయన భయానక వాతావరణం మాయమయింది. సంభ్రమాశ్చర్యం చోటుచేసుకుంది. పసి హృదయం అక్షరాలా పసి(డి) హృదయమే.